క్లుప్తంగా

మహిళా కోలాటాలకు పెరిగిన ఆదరణ

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మహిళా కోలాట పోటీలకు ఆదరణ పెరిగిందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల మహిళల కోలాట పోటీలను మంగళవారం రాత్రి ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాలలో పురుషులతో పాటు పోటీ పడటం మహిళా సాధికారతకు నిదర్శనమన్నారు. అంతకుముందు మహిళలు ఎమ్మెల్సీకి కోలాటంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భగవాన్‌నాయక్, జెడ్పీటీసీ సూర్యభాషా నాయక్, వైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ అలిపెద్ది రాజు బీఆర్ఎస్ నాయకులు సుందర్‌రెడ్డి, మన్నెం రంజిత్‌యాదవ్, సర్పంచ్ శాగం శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు నాగేండ్ల కృష్ణారెడ్డి, సైదులు పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

దేవరకొండ : దేవరకొండ ఆర్టీసీ డిపో కార్యాలయంలో నేడు 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు డిపో పరిధిలోని ప్రజలు, ప్రయాణికులు తమ విలువైన సలహాలు, సూచనలు ఫోన్ ద్వారా అందించాలని ఆయన కోరారు. సెల్. 9959226311ను సంప్రదించాలని తెలిపారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

హాలియా : ఆలిండియా మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలింపియాడ్స్(ఏఐఎంఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన మాథ్స్ ఒలింపియాడ్ ఫలితాల్లో పట్టణంలోని లక్ష్యా స్కూల్ చెందిన ముగ్గురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి రీజనల్, జోనల్ ర్యాంకులు సాధించినట్లు ఆ పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. పాఠశాలకు చెందిన ఎస్ జశ్వంత్ రీజనల్‌లో రెండో ర్యాంకు, జోనల్‌లో నిత్యారెడ్డి రెండో ర్యాంకు, ఆర్ రామ్‌చరణ్ మూడో ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. నేషనల్ మాథ్స్ ఒలింపియాడ్‌లో రీజనల్, జోనల్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు సతీష్, నాగేండ్ల విజయబాస్కర్‌రెడ్డి, ప్రిన్స్‌పాల్ అనుముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

లక్ష్మీనరసింహ మూర్తికి పురస్కారం



పురస్కారం అందుకుంటున్న లక్ష్మీనరసింహ మూర్తి

మిర్యాలగూడ అర్బన్ : అవధానంలో విశేష ప్రతిభ కనబర్చిన మిర్యాలగూడ పట్టణానికి చెందిన కాటేపల్లి లక్ష్మీనరసింహ మూర్తికి 'శతావధాన కార్యంపూడి రాజమన్నారు' స్మారక పురస్కారాన్ని మంగళవారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం హైదరాబాద్ వారు అందించారు. తన ప్రతిభను గుర్తించి తనకు ఈ పురస్కారం అందించడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం

అడవిదేవులపల్లి : దీన్ దయాళ్ గ్రామీణ వికాస్ యోజన మండల స్థాయి ఉత్తమ పంచాయతీ అవార్డును అందుకున్న స్థానిక సర్పంచ్ పెరుమాళ్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ దైద వెంకయ్య, పంచాయతీ కార్యదర్శి కళ్యాణీలను ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంనాయక్ పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మోగావత్ సుమన్, టీఆర్ఎస్ మండల పార్టీ ప్రచార కార్యదర్శి నేనావత్ రవినాయక్, ఉపాధ్యాయులు గోని, రమాదేవి, లక్ష్మిప్రసన్న, విజయలక్ష్మి, కృష్ణయ్య, వీరశం, ప్రదీప్, అంగన్‌వాడీ టీచరు రాణి, శ్రీదేవి, సునిత, నాగలక్ష్మి, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

చింతపల్లి : మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు దుగ్యాల శేఖర్ పదిరోజుల కిందట మృతి చెందాడు. దీంతో ఆకుటుంబ పరిస్థితిని తెలుకున్న బీజేపీ నాయకులు మంగళవారం రూ.50వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాలునాయక్, శివర్ల రమేశ్‌యాదవ్, బొడ్డు శ్రీనివాస్, నగేశ్, శ్రీనివాస్, శేఖర్, జంగయ్య పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి

పెద్దవూర : వచ్చే నెల 5వ తేదీన 'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కార్మికులు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రజానాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రయ్య, నాయకులు నాగార్జున, పరమేష్ పాల్గొన్నారు.

పథకాలు గడపగడపకూ తీసుకెళ్లాలి

- ఉన్నత విద్యా మండలి డైరెక్టర్ ఒంటెద్దు నరసింహారెడ్డి



మిర్యాలగూడ : ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి



నిడమనూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ 99శాతం పూర్తి చేశారని, ఆ పథకాలను గడప గడపకూ తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని ఉన్నత విద్యా మండలి డైరెక్టర్ ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని నందిపాడులో మండలానికి చెందిన 18 గ్రామపంచాయతీల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన సమయంలో రాష్ట్రంలో కేవలం 60 లక్షల్లో సాగు ఉండగా కేసీఆర్ ఎనిమిదేండ్ల పాలనలో 1.40కోట్ల ఎకరాలకు పెరిగిందన్నారు. 2014లో రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం రూ.2.14లక్షలు ఉండగా నేడు రూ.3.17లక్షలకు పెరిగిందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ మండలంలో 18 గ్రామపంచాయతీలకు రూ.271కోట్లు ఖర్చు చేసి 85శాతం సీసీ రోడ్లు పూర్తి చేశామన్నారు. మిగిలిన పనులను సైతం త్వరలోనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో పేదలకు 3వేల ఇండ్లు మంజూరయ్యాయని వాటిని అర్హులైన పేదలను గుర్తించి పంపిణీ చేసేలా కృషి చేస్తానన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ గెలిచేలా కార్యకర్తలు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఏడుకొండలు, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, తిరుపతమ్మ, నాగార్జునచారి, భిక్షంగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

కేంద్రంపై పోరాటంలో ముందుండాలి
– ఎమ్మెల్యే నోముల భగత్

నిడమనూరు : కేసీఆర్ పాలన రాష్ట్రంలో చల్లగా ఉందని, కడుపులో కుండ కదలకుండా పడుకుంటే సరిపోదని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ,కంటక విధానాలపై అందరూ కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. నిడమనూరులో మంగళవారం నాన్ ఆయకట్టు 14 గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేసీఆర్ పాలనలో ప్రజలుఅ ందరూ సంతృప్తిగా ఉన్నారని, కానీ కేంద్రం పెంచి పెట్రోల్, గ్యాస్ ధరలకు, ప్రజా కంటక విదానాలకు వ్యతిరేకంగా గొంతెత్తి నిలదీయాల్సిన అవసరం కూడా ప్రజలకు, పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు.రాష్ట్ర ట్రికార్ చైర్మన్ రాంచంద్ర నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రజా రంజక పాలన నడుస్తుందని అన్నారు.

ఆత్మీయ పిలుపేదీ?

ఉంటే పార్టీకి చెందిన ఆత్మీయులకు పిలుపు లేదు అంటూ మాజీ మార్కెట్ చైర్మన్ నూకల వెంకటరెడ్డి సమ్మేళనంలో ప్రశ్నించారు. మండలంలో నిర్వహించే కార్యక్రమాల గురించి మండలానికి చెందిన నాయకులకే సమాచారం ఇవ్వక పోతే ఎలా అంటూనే తాను మాత్రం పిలిచినా, పిలవక పోయినా ఎమ్మెల్యే భగత్ వెంటే ఉంటానన్నారు. తర్వాత ఎంపీపీ బొల్లం జయమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యేతో పనులు ఉంటే ఆయనను కలిసి చేయించుకోవాలని, కానీ నాకు ఆయన చెప్పలేదు, ఈయన చెప్పలేదంటూ మనస్పర్థలు తీసుకురావద్దన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి వర్గీయులుగా చెలామనీ అవుతున్న నాయకులు సమ్మేళనానికి హాజరు కాకపోవడం గమనార్హం. కొందరు నాయకులు రాకపోవడం సమ్మేళనంలో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్, డీసీసీబీ డైరెక్టర్ వి అంజయ్య, మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, జువ్వాజి వెంకటేశ్వర్లు, వైఎస్ ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డి, పోలె డేవిడ్, ఎస్‌కే సలీం, గుర్వయ్య, బాబూరావ్ నాయక్, చినవెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ కామర్ల జానయ్య, బొల్లం రవి, నల్లమోతు వెంకటేశ్వర్లు, కొండల్, నారాయణ, లకుమాల మదు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

హాలియా : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. అనుముల మండలంలోని పులిమామిడి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగళ వారం హాలియా పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నడ్డి నాగయ్య, కలకుంట్ల నాగరాజు, శ్రీను, వెంకన్న, చెరుకుపల్లి మల్లేష్, ఉమ, జగదీశ్వరీ, శివ నాగేంద్రమ్మ, నాగమ్మ, నడ్డి సత్తయ్యతో పాటు మరికొంత మంది ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అనుముల మండలంలోని కొరివేనిగూడెం గ్రామానికి చెందిన మేరెడ్డి మేఘారెడ్డి ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నోముల భగత్ బాధిత నివానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మృతి చెందిన మేఘారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అనుముల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు మాలే ధర్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, నాయకులు జైపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ సత్య నారాయణరెడ్డి, రాంరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్యామల, శైలజ, యాదగిరి రెడ్డి, పులిమామిడి గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, యూత్ నాయకుడు చెరుకుపల్లి శేఖర్ ఉన్నారు.

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

మిర్యాలగూడ: మిర్యాలగూడ నియోజకవర్గంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్ నాయక్ అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా చేపడుతున్న హాథ్‌సే- హాథ్ జోడో యాత్ర మంగళవారం దామరచర్ల మండలంలోని కల్లేపల్లి గ్రామానికి చేరుకోగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శ్రీనివాస్, నాయకులు పగిడి రామలింగంయాదవ్, కాంతారెడ్డి, చిరుమర్రి లింగయ్య, ఆరీఫ్, సలీం, నాగరాజు, దాసు, సద్దాం, వసంత్ తదితరులు పాల్గొన్నారు.



జోడో యాత్రలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్

బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు అన్యాయం

మాడుగులపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ నాయకుడు, మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఆయన చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్ర మంగళవారం మండలంలోని ఆగామోత్కూర్, గుర్రప్పగూడెం, చిన్నగూడెం, చర్లగూడెం, భీమనపల్లి, కల్వాలపాలెం గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా భీమనపల్లిలో ఆయన మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ పరీక్షా పత్రాల లీకేజీలో ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. భీమనపల్లిలో బొడ్రాయి ప్రతిష్ఠకు సహకరించాలని గ్రామస్తులు విన్నవించగా ఆర్థికసాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, జడ్పీటీసీ సైదులు, నాయకులు వెంకట్‌రెడ్డి, అంజన్‌కుమార్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



భీమనపల్లిలో మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

అక్రమ కేసులు పెట్టడం సరికాదు



మాట్లాడుతున్న బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ అర్బన్ : జనచైతన్య యాత్రలో భాగంగా సీపీఎం ఆధ్వర్యంలో రోడ్డుపై సభ పెట్టారనే నెపంతో కేసులు పెట్టడం సరికాదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి ఎండీ.సయ్యద్, నాయకులు వలపట్ల వెంకన్న, బంటు రాజేశ్వరి, వల్లభ్, దాసు, సురేందర్, బంటు బుచ్చయ్య, శ్రీను ఉన్నారు.

అక్రమ కేసులను ఎత్తి వేయాలి

సీపీఎం రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేశ్‌పై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే ఎత్తి వేయాలని లేకుంటే మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్ అన్నారు. స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. అక్రమ కేసులను ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.

ఆస్తి పన్ను బకాయిలు సకాలంలో చెల్లించాలి



దుకాణానికి సీల్ వేస్తున్న మున్సిపల్ అధికారులు

దేవరకొండ : ఆస్తి పన్ను బకాయిలను సకాలంలో చెల్లించాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని చేనేత సహకార సంఘం భవనంలో ఆస్తి పన్ను బకాయిలున్న పలు వ్యాపార సముదాయాలకు సీల్ వేశారు. అనంతరం తమ బకాయిలను చెల్లిస్తామని దుకాణదారులు పేర్కొనడంతో సీల్ తొలగించినట్లు కమిషనర్ వెంకటయ్య తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెలాఖరులోగా పెండింగ్ ఉన్న ఆస్తిపన్ను బకాయిలను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కమిషనర్ వెంట మున్సిపల్ అధికారులు నరేశ్, జాఫర్ పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కరించాలి



ప్రకాశ్‌నగర్‌లో మంచినీటి బోరు వద్ద నిరసన తెలుపుతున్న కాలనీ ప్రజలు

మిర్యాలగూడ అర్బన్ : ప్రకాశ్‌నగర్‌లో మంచి నీటి సమస్యను పరిష్కరించాలని మాజీ కౌన్సిలర్ బావండ్ల పాండు అన్నారు. మంగళవారం స్థానిక ప్రజలతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డులో ఉన్న బోరు నుంచి ప్రజల అవసరాలు తీరేవని కాని కాలనీలోని బోరుకు ఉన్న మోటార్‌ను తీసుకెళ్లి మరో కాలనీలో బిగించి ఇక్కడి ప్రజలకు నటి ఇబ్బంది కలిగేలా చేవారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో 50ఇండ్లకు పైగా నీరు అందించే బోరును తొలగించడం సరికాదన్నారు. అధికారులు స్పందించి వారం రోజుల్లో బోరును బిగించాలని లేకుంటే కాలనీ ప్రజలకు సమీకరించి మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామబని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీ ఎం నాయకులు దేశిరాంనాయక్, కాలనీ ప్రజలు అలివేలు, మేరీ, సైదులు, సురేందర్ చారి, వెంకన్న, పుల్లయ్య, బాలమ్మ ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



విద్యార్థులతో ఉపాధ్యాయులు

పెద్దవూర: మండలంలోని చింతపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రజా ప్రతినిధులుగా, ఉన్నతాధికారులుగా వ్యవహరించి ఒక్కరోజు పాత్రను చక్కగా నిర్వర్తించారు. జిల్లా కలెక్టర్‌గా అజయ్, డీఈఓగా సుష్మ, ఎంఈఓగా విక్టర్ పాల్, ఎంపీడీఓగా వావిల, హెచ్‌ఎంగా మనోజ్, ఎస్ఎంసీ చైర్మన్‌గా రమ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం కె.శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం నిర్మల, ఉపాధ్యాయులు చంద్రమౌళీ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



దేవరకొండ : సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన ఎనిమిది మందికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.2.60లక్షల చెక్కులను ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేసి మాట్లాడారు. ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,వేముల రాజు,మోహన్‌కృష్ణ,శ్రీశైలంగౌడ్, గోసుల అనంతగిరి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

వేములపల్లి : మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన సంపంగి వెంకటేశ్‌కు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.2లక్షల విలువగల చెక్కును ఎంపీటీసీ లలిత మంగళవారం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోల పాపయ్య, నాయకులు పేరాల గురువారావు, మద్దెబోయిన శ్రీను, వల్లంపట్ల వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

హాలియా : విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని పట్టణానికి చెందిన నల్లగొండ పంచాయతీరాజ్ డీఈ ఆంజనేయులు అన్నారు. కేసీ యూత్ ఆధ్వర్యంలో ఎస్‌సీఎం ఫౌండేషన్ చైర్మన్ నల్లగొండ ఆంజనేయులు దాతృత్వంతో పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన రూ.10వేల విలువ గల పరీక్షా సామగ్రి కిట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు . పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కేసీ యూత్ కమిటీ సభ్యులు సాయి, శివ, రాజేష్, మణికంఠ, పవన్, కొండలు పాల్గొన్నారు.

నిడమనూరు : మండలంలోని తుమ్మడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తగరగతి విద్యార్థులకు మంగళవారం ఇంపాక్ట్ ఫౌండేషన్ జిల్లా ఇంచార్జ్ నూనె సుదర్శన్ పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీ పంపిణీ చేసి మాట్లాడారు. పాఠశాల సత్యనారాయణ, సీఆర్‌పీ నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: దామరచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బైరం గోపి పరీక్షా ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ లలితహాతీరాంనాయక్, ఎంఈఓ బాలాజీనాయక్, ఎస్ఐ ఎం.రవికుమార్‌లు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సోము సైదిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం



డిండి : విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి ఎస్.శైలి



అడవిదేవుపల్లిలో..

మిర్యాలగూడ టౌన్ : పోషన్ పక్వాడ కార్యక్రమం సందర్భంగా పట్టణంలోని తాళ్లగడ, హనుమాన్‌పేట, సీతారంపురం, తక్కెళ్లపాడు, యాద్గర్‌పల్లి , బి. అన్నారంఅంగన్‌వాడీ కేంద్రాల్లో చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాసాని అలివేలు, సుపర్‌వైజర్ పి.రేవతి అంగన్‌వాడీ టీచరు షమీమ్ సుల్తానా, నాగలక్ష్మి, పద్మ, నషీమా, కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యాం , ఐసీడీఎస్ సుపర్‌వైజర్ లీలాకుమారీ, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, సంధ్య, మంగ, ఆశ వర్కర్లు స్వర్ణ, కళ, రామశేషు, కౌన్సిలర్ సత్యవేణి, సుపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్లు శబనా, షాహీన్, మెరాజ్, సుల్తానా, ఆయా రాధాబాయ్, జగదీశ్వరి, సైదమ్మ, విజయ, గౌసియా, నజీమా,ఆయా నాగమ్మ, అశ వర్కర్లు వసంత, ఐసీడీఎస్ సుపర్‌వైజర్ వి. జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు రాణి, లక్ష్మి, అలివేలు మంగ, లింగమ్మ, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సత్యలక్ష్మి, నాగుర్‌బి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీల బేబి సరోజని, పద్మ, విజయతో పాటు కిశోర బాలికలు తదితరులున్నారు.

హాలియా : గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాలు అధికంగా ఉండే అహారాన్ని తీసుకోవాలని హాలియా మున్సిపల్ చైర్మన్ పార్వతమ్మ, ఎంపీపీ సుమతి, సుభద్ర అన్నారు. మంగళవారం ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్ట ఆధ్వర్యంలో హాలియాలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ గంధం పద్మావతి, సువర్ణ, రమాదేవి, వెంకమ్మ, నాగమణి, సైదా బేగం, కమలాబాయి, విజయ లక్ష్మి, పవన్ పాల్గొన్నారు.

గుర్రంపోడు : పండ్లు, కూరగాయలు, ఆకుకూరల ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారదారాణి అన్నారు. మంగళవారం మండలంలోని పిట్టలగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్షోత్సవంలో భాగంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిట్టలగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం భాగం హిమజ, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మరెడ్డి శ్రీరాంరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ కుంభం గీత తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని మొల్కచర్ల గ్రామంలో మంగళవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెరుమాళ్ల శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంనాయక్, అంగన్‌వాడీ టీచర్లు శోభ, నారాయణమ్మ, రమాదేవి, మణెమ్మ, రాణి, అన్నపూర్ణ, నాగలక్ష్మి, లలిత, శ్రీదేవి, పద్మకుమార్‌లతో పాటు ఆశా వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

డిండి : జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగన్‌వాడీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కందుకూర్, ఎర్రారం సెక్టార్‌లలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీడీపీఓ ఖతిజాభేగం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ మండల వైద్యాధికారి ఎస్.శైలి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేణుకారెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.

త్వరగా లెవీ పూర్తి చేయాలి

కొండమల్లేపల్లి : మిల్లర్లు లెవీని త్వరగా పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ కేంద్ర విజిలెన్స్ బృందం ప్రధాన అధికారి కల్నల్ సూర్యప్రకాశ్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి, చెన్నారంలోని మిల్లులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లులో ధాన్యం నిల్వలు, ఎప్పటిలోగా లెవీ పూర్తవుతుంది? తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీటీ మాచన రఘునందన్, కమల్ పాషా, పి.పుల్లయ్య ఉన్నారు.

చింతపల్లి : మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామ సమీపంలోని వెంకటసాయి రైస్ మిల్లులో మంగళవారం కేంద్ర విజిలెన్స్ బృందం ప్రధాన అధికారి సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లులో నిల్వ ఉన్న బియ్యాన్ని తక్షణమే గోదాముకు తరలించాలన్నారు. రైస్ మిల్లులో బియ్యం నిల్వ చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. బియ్యం నిల్వల్లో ఎలాంటి తేడాలు వచ్చినా సహించేది లేదన్నారు. రబీ సీజన్ వరి ధాన్యం మిల్లులకు వచ్చే అవకాశం ఉన్నందున మిల్లులో బియ్యం నిలవ్లు ఉంటే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. మిల్లులో బియ్యం నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయన వెంట డి.టి. మాచన రఘునందన్ ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలి

మిర్యాలగూడ : పట్టణంలో ఏప్రిల్ 5,6,7 తేదీల్లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణాపై చేస్తున్న కుట్రలను ప్రతి ఇంటికి తిరిగి వాస్తవాలను ప్రజలకు తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం

కొండమల్లేపల్లి : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని దేవరకొండ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ప్రజలకు 'ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం'పై అవగాహన కల్పించారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి ఇబ్బందులు పడొద్దని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌సీ ఎస్‌వీ.నారాయణ, అకౌంటెంట్ విశ్వనాథం, సేఫ్టీ వార్డెన్ ఎంజీ.ఖాన్, డిపో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కబడ్డీ పోటీలు



తలపడుతున్న జట్లు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల కబడ్డీ పోటీలు హోరాహోరిగా కొనసాగుతున్నాయి. మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాధ్యం సంపత్‌కుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రోత్సహించారు. హైదరాబాద్ యూనియన్ బ్యాంకు, హైదరాబాద్ హాస్టల్ జట్లు తలపడగా హైదరాబాద్ యూనియన్ బ్యాంకు జట్టు గెలుపొందింది. హైదరాబాద్ జ్యోతి క్లబ్, సూర్యాపేట జట్లు తలపడగా సూర్యాపేట విజయం సాధించింది. ప్రకాశం జట్టు బాపట్ల జట్లు తలపడగా ప్రకాశం విజయం సాధించింది. ఖమ్మం, హన్మకొండ తలపడగా హన్మకొండ విజయం సాధించింది. హైదరాబాద్ సాయి జట్టు బాపట్ల తలపడగా హైదరాబాద్ సాయి విజయం సాధించింది. మ్యాట్‌పై ఫ్లడ్ లైట్ల వెలుతురులో నిర్వహిస్తున్న ఈ పోటీలు అర్థరాత్రి వరకు కొనసాగుతున్నాయి. ఈ పోటీలను తిలకించటానికి పరిసర ప్రాంత ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య, సీతారామ దేవస్థాన చైర్మన్ నాగేండ్ల వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల నాసర్‌రెడ్డి, గుంటుక వెంకట్‌రెడ్డి, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్ట్

కొండమల్లేపల్లి : విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు చందంపేట మండల పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి అన్నారు. ఏఐఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జీకె టాలెంట్ టెస్ట్ డివిజన్ స్థాయి పోటీల్లో విజేతలకు మంగళవారం బహుమతులను ఆయన ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు టాలెంట్ టెస్టులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎస్ అధ్యక్షుడు రమావత్ సేవానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్‌రెడ్డి, కిన్నెర హరికృష్ణ, యేకుల సురేష్ అనిత, ఎండీ ఖదీర్, ప్రసాద్, సుభాష్ పాల్గొన్నారు.